క్లుప్తంగా

27 మంది వలంటీర్లు రాజీనామా



రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

కోడుమూరు : మండలంలోని లద్దగిరి–1,2 గ్రామ సచివాలయాలకు చెందిన 27 మంది వలంటీర్లు వ్యక్తిగత కారణాలతో సోమవారం రాజీనామా చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ కృష్ణారెడ్డికి రాజీనామా పత్రాలను అందజేశారు. వీరిలో మహమ్మద్ రఫీ, షేక్షావలి, సాములు, కురువ మద్దయ్య, హరిత, ప్రియాంక, శిరోమణి, శ్రావణి, షేక్ రేష్మా, మద్దమ్మ, చాముండేశ్వరి, చందన, ధనుంజయ, నాగేంద్ర, బాలరామదాసు, రహీమ్, బలరాం, కురువ మాధవి, పర్వీన్, అరుణజ్యోతి, శివలక్ష్మి, రాజేశ్వరి, మనిత్, భువనేశ్వరరెడ్డి ఉన్నారు.

మద్యం పట్టివేత



మద్యం బాటిళ్లను ప్రదర్శిస్తున్న సెబ్ అధికారులు

కోడుమూరు రూరల్: కోడుమూరు సెబ్ పరిధిలోని వెల్దుర్తి మండలం రామళ్లకోట గ్రామంలో సోమవారం 88 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ రామాంజనేయులు తెలిపారు. నిందితుడు ఈడిగ షేక్షావలిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. అలాగే వెల్దుర్తి మండలం పిక్కిలివాండ్లపల్లి గ్రామం వద్ద నాటుసారా స్థావరంపై దాడి చేసి 200 లీటర్ల ఊటను ధ్వంసం చేసి.. 15 లీటర్ల సారాను సీజ్ చేసినట్లు వెల్లడించారు. రామాంజనేయులు అనే వ్యక్తిని అరెస్టు చేశామన్నారు. ఈ రెండు కేసుల్లో ఇద్దరు నిందితులను జోన్ కోర్టులో హాజరుపరగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించారని సీఐ వివరించారు. దాడుల్లో సెబ్ ఎస్ఐ అలీబేగ్, సిబ్బంది హనుమంతు, శంకర్ నాయక్, విరుపాక్షిరెడ్డి పాల్గొన్నారు.

పింఛన్‌దారులు సచివాలయాలకు రావొద్దు

గూడూరు: మే నెల పింఛన్ కోసం పింఛన్ దారులు వార్డు సచివాలయాల వద్దకు రావాల్సిన అవసరం లేదని మున్సిపల్ కమిషనర్ వి.దివాకరరెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు విధానాల్లో పింఛన్ అందజేయనున్నట్లు చెప్పారు. కొందరికి బ్యాంకు ఖాతాలో జమచేస్తామని తెలిపారు. దివ్యాంగులు, తీవ్ర ఆరోగ్య సమస్యలు ఉన్న వారు, మంచానికే పరిమితమైన వారికి సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా ఇంటి వద్దనే పింఛన్ నగదు పంపిణీ చేస్తామన్నారు.

వడదెబ్బపై అవగాహన



వడదెబ్బపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

కోడుమూరు రూరల్: మండుతున్న ఎండలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. జాగ్రత్తలు పాటించాలని కోడుమూరు కోలోకేటెడ్ పీహెచ్‌సీ ఎంపీహెచ్ఓ నరసప్ప అన్నారు. సోమవారం కోడుమూరు ఆర్టీసీ బస్టాండ్‌లో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరసప్ప మాట్లాడుతూ.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం 11 గంటల కల్లా పనులు ముగించుకుని ఇండ్లకు చేరుకోవాలన్నారు. ఎండలో తిరగడం, శ్రమ చేయడం వల్ల అలసట, వికారం, వాంతులు, నోరు, కళ్లు పొడి బారడం వంటి డీహైడ్రేషన్ లక్షణాలు కనిపిస్తే ఆ వ్యక్తికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించి దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. హెల్త్ సూపర్‌వైజర్ కమాల్‌సాహెబ్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి!



ఓటు వేయాలని కోరుతున్న స్టెల్లా సతీష్

కర్నూలు (సిటీ): ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను ఆశీర్వదించాలని ఆయన సతీమణి డాక్టర్ స్టెల్లా సతీష్ కోరారు. సోమవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని బి.తాండ్రపాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో గురించి వివరించారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్న వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపాలని కోరారు. ఆమె వెంట ఎంపీటీసీ సభ్యుడు హనుమంతు, నాయకులు చిన్నలక్ష్మన్న, మోహన్ బాబు, శేఖర్, ఫిరోజ్ ఖాన్, బొజ్జన్న తదితరులు ఉన్నారు.

ప్రతి గడపకూ లబ్ధి

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన
- బాబువి మోసపూరిత హామీలు
- ఎన్నికల ప్రచారంలో ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని



రోడ్ షోలో మాట్లాడుతున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: వైఎస్సార్‌సీపీ 58 నెలల పాలనలో ప్రతి గడపకూ లబ్ధి చేకూరిందని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం కల్లూరు అర్బన్ 32వ వార్డు, ఉలిందకొండ గ్రామంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులు వారికి ఘన స్వాగతం పలికి భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం వారు ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నంద్యాల ఎంపీ, పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ విప్లవం తీసుకువచ్చారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పేదలకు జరిగిన మేలు శూన్యమన్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి 600పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదని విమర్శించారు. మాయమాటలు, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి మోసం చేయడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. 2014లో మోసం చేసినందుకు 2019 ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడి మాట ఇస్తే తప్పరన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేశారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ప్రజలు గత టీడీపీ పాలనకు ఈ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ అందించిన పాలనలో గల తేడాను గమనించాలన్నారు. మరోసారి మోసం చేసేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ ఎన్నికల్లో కూటమిగా ఏర్పడి వస్తున్నాయని, ఈసారి ఆ కూటమిని చిత్తుగా ఓడించాలన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, పోచా బ్రహ్మానందరెడ్డిని ఎంపీగా గెలిపించాలని కాటసాని కోరారు. మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలిస్తే రెట్టింపు సంక్షేమం, అభివృద్ధి అందిస్తామన్నారు. కార్యక్రమంలో 32వ వార్డు కార్పొరేటర్ సాన శ్రీనివాసులు, కల్లూరు మండల వైస్ ఎంపీపీ ఆల చంద్రకళ, సర్పంచ్ సుంకులమ్మ, నాయకులు ఉలిందకొండ రమణారెడ్డి, ఆల వెంకట రమణ, పెద్ద ఈశ్వరయ్య, కేశవరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సత్యంరెడ్డి, కేవీ రమణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుంకన్న, ఎస్సీ విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎస్.శివ, రాజు, నగేష్, శీనయ్య, శ్రీనివాసులు, హనుమంతురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్లు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన ఉయ్యాలవాడ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: ఓర్వకల్లు మండలంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో టీడీపీకి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. సోమవారం ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మైసూరా రెడ్డి, బోయ పుల్లయ్య, శివలింగం, నాగేంద్ర, రాజు, దస్తగిరి, శ్రీనివాసులు, రమణ, వెంకటేశ్వర్లు, సుబ్బారాయు డు, ఎల్లస్వామి, సూరి, శేఖర్, గంగన్న, గంగుల ఆదినారాయణ, గంగుల బత్తిన శ్రీనివాసులు, ఎల్ల శేషయ్య, మాలిక్ బాష, శేఖర్, వెంకట రమణ, దస్తగిరి ఉన్నారు. వీరిందరికి కాటసాని వైఎస్సార్‌సీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో పేదల బతుకులు మార్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పథకాలు తీసుకువచ్చి ప్రతి గడపకు అందించారన్నారు. అర్హతే ప్రామాణికంగా కులమతాలు, పార్టీలు, వర్గాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి మీకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండని అడుగుతున్న దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బి.రామిరెడ్డి, పల్లె ప్రతాప్‌రెడ్డి, ఎన్. మదన్‌గోపాల్‌రెడ్డి, శివారెడ్డి, బోయ గోకారి, సుబ్బారాయుడు, శివలింగ, పుల్లయ్య, రంగనాథమ్, బి. శ్రీనివాసులు, ఇమామ్ బాష తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరులో హ్యాట్రిక్ ఖాయం



స్టాంటన్‌పురంలో దివ్యాంగుడి సమస్య తెలుసుకుంటున్న సతీష్, కోట్ల హర్షవర్ధన్ రెడ్డి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా మాజీ ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి
- కర్నూలు అర్బన్‌లో ఎన్నికల ప్రచారం



స్టాంటన్‌పురంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కర్నూలు (సిటీ): కోడుమూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలిచి హ్యాట్రిక్ సాధిస్తుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడా మాజీ ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కర్నూలు అర్బన్ మండలం పరిధిలోని స్టాంటన్‌పురంలో ఇంటింటి ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి 58 నెలల్లో పేదలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు ఎంపిక చేసిన వారికే సంక్షేమ పథకాలు వచ్చేవని, ఆ పార్టీ నాయకులే లబ్ధి పొందేవారని తెలిపారు. పేదలు, బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు అందేవి కాదన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. జగనన్న నిర్వహించిన సిద్ధం సభలు విజయవంతం కావడం, మేమంతా సిద్ధం పేరుతో చేపట్టిన బస్సు యాత్రకు జనాలు నిరాజనం పలకడంతో టీడీపీ నేతల్లో భయం పట్టుకుందని, ఆ భయంతోనే పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో హామీలను అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. జగనన్న ఇస్తున్న పథకాలతో శ్రీలంక అవుతుందని చెప్పిన చంద్రబాబు నాయుడు మరీ ఇప్పుడు తాను ఇచ్చిన హామీలతో ఏం అవుతుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలి

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుడి ఇంటికే చేర్చిన ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని కోరారు. పొరపాటున టీడీపీ వస్తే జన్మభూమి కమిటీలతో మళ్లీ కష్టాలు తప్పవన్నారు. అర్బన్ పరిధిలోని వార్డుల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, ఆదిమూలపు సతీష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీడీఐసీ డైరెక్టర్ పాటిల్ హనుమంతురెడ్డి, కార్పొరేటర్లు విక్రంసింహారెడ్డి, సాంబ శివరావు, హనుమంతు రెడ్డి, సురేష్, ప్రభుదాస్, ప్రసాద్ గౌడ్, రాజు గౌడ్, రమణ, గిరిప్రసాద్, వీరభద్రరెడ్డి, దామోదర్ నాయుడు, ఇషాక్, మౌలాలి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు భరోసా



సి.బెళగల్: బురాన్‌దొడ్డిలో మాట్లాడుతున్న ఆదిమూలపు సతీష్

సి.బెళగల్: వైఎస్సార్‌సీపీ అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా లభించిందని.. మరింత మేలు జరగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఆ పార్టీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. సోమవారం సి.బెళగల్ మండలంలోని బురాన్‌దొడ్డి, క్రిష్ణదొడ్డి, గొల్లలదొడ్డి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వారికి ఘన స్వాగతం లభించింది. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చాడంటే తప్పకుండా చేసి చూపిస్తారన్నారు. మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి కోరుతున్న దమ్మున్న నాయకుడు అని పేర్కొన్నారు. ఐదేళ్లలో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. ఓట్ల కోసం ఇష్టమొచ్చినట్లు హామీలు ఇచ్చి ఆ తర్వాత వాటిని విస్మరించడం టీడీపీ నైజం అని విమర్శించారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, ఆదిమూలపు సతీష్‌ను గెలిపించాలని కోరారు. సంక్షేమ పాలనను మళ్లీ తెచ్చుకుందామన్నారు. ఇంటి వద్ద పింఛన్ రాకుండా అడ్డుకున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ బొంతల మునెప్ప, సర్పంచ్‌లు దస్తగిరి, ఇమ్మానియేల్, హనుమంతు, పాండురంగన్న, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, నాయకులు నరసింహుడు, సీబీ తులసిరెడ్డి, ఎస్ఎం బాషా, నాయకలు ప్రభాకర్‌రెడ్డి, మహానంది, బాయికాటి మద్దిలేటి, వెంకటేష్, గోపాల్, రామకృష్ణ, ముల్లహారున్, చిన్న కొండయ్య పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను మహిళలకు వివరిస్తున్న సతీష్

పాణ్యం అసెంబ్లీకి 14మంది పోటీ



అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తున్న ఆర్వో నారపురెడ్డి మౌర్య

కర్నూలు(సెంట్రల్): పాణ్యం అసెంబ్లీ బరిలో 14మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఆ నియోజకవర్గం ఆర్వో/జేసీ నారపురెడ్డి మౌర్య తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన గౌరు వెంకటరెడ్డి సోమవారం ఉపసంహరించుకున్నారు. దీంతో బరిలో 14 మంది మిగిలారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డికి సీలింగ్ ఫ్యాన్, టీడీపీ అభ్యర్థి గౌరు చరితారెడ్డికి సైకిల్, సీపీఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌కు సుత్తి, సికిల్ స్టార్, బీఎస్పీ అభ్యర్థి దాసరి రామ శేషయ్యకు ఏనుగు గుర్తులు ఉంటాయన్నారు. ఇక మిగిలిన 10 మందికి వివిధ గుర్తులు కేటాయించినట్లు చెప్పారు. సమావేశంలో కల్లూరు తహసీల్దార్ మునివేలు, ఎన్నికల బృంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

కోడుమూరు బరిలో 14 మంది

- వివరాలు వెల్లడించిన ఆర్వో ఎం.శేషిరెడ్డి
- స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు



నామినేషన్‌ను ఉపసంహరించుకుంటున్న మలిగపోగు లక్ష్మన్న

కర్నూలు(సెంట్రల్): కోడుమూరు అసెంబ్లీ బరిలో మొత్తం 14 మంది నిలిచారు. మొత్తం 21 మంది అభ్యర్థులు నామినేషన్లను వేయగా...అందులో ఐదుగురి నామినేషన్లను వివరాలు సరిగ్గా లేకపోవడంతో ఆర్ఓ శేషిరెడ్డి తిరస్కరించారు. ఆమోదం పొందిన 16 మందిలో ఇద్దరు ఉపసంహరించుకోవడంతో చివరకు బరిలో 14 మంది నిలిచినట్లు వెల్లడించారు. సోమవారం ఆర్ఓ తన కార్యాలయంలో మాట్లాడుతూ.. '14 మందిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఆదిమూలపు సతీష్, టీడీపీ అభ్యర్థిగా బొగ్గుల దస్తగిరి, కాంగ్రెస్ నుంచి పి.మురళీకృష్ణ, బీఎస్పీ నుంచి జైరాజ్ బరిలో ఉన్నారు. మిగిలిన 11 మంది చిన్న పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉండడంతో వారికి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తులు కేటాయించాం. రిజిస్టర్ చేసిన రాజకీయ పార్టీల జాబితాలో ఉన్న అన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందె మీనా కుమారికి విజిల్, జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి దేవరాజుకు బ్యాటరీ (టార్చ్), జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ అభ్యర్థి పోలుదాసరి అయ్యస్వామికి గ్యాస్ సిలిండర్, ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థి మల్లాపురాజుకు టాకా, యుగ తులసీ పార్టీ అభ్యర్థి మస్టిక్ నడిపి గుండాలుకు రోడ్డు రోలర్ గుర్తులను కేటాయించారు. అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉన్న చంద్రశేఖర్‌కు కరెంట్ స్తంభం, సతీష్‌కు ఎయిర్ కండీషనర్, బి.బాబుకు బీరువా, బేబిరాధకు వజ్రం, బి.భాస్కర్‌కు సీసీటీవీ కెమెరా గుర్తులను కేటాయించి'నట్లు వెల్లడించారు.

జగన్ పాలనలోనే మహిళల ఆర్థికాభివృద్ధి



కొమరోలులో ప్రచారం చేస్తున్న కాటసాని ఉమామహేశ్వరమ్మ

ఓర్వకల్లు: మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని కొమరోలు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమెకు స్థానిక మహిళలు కుంకుమ బొట్టుపెట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ పాలనలో మహిళల సంక్షేమానికి అనేక పథకాలు, కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. ప్రధానంగా అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, చేయూత, ఆసరా, సున్నావడ్డీ పథకాల ద్వారా మహిళల ఖాతాల్లోకి నగదు జమచేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యకమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్‌బాషా, సర్పంచ్ రామచంద్రుడు, మాజీ సర్పంచ్ నాగశేషులు, స్థానిక నాయకులు భగవంత్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జమ్మన్న పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారా?

- టీడీపీ నాయకులపై కాటసాని శివనరసింహారెడ్డి మండిపాటు

పాణ్యం: నియోజకవర్గంలో టీడీపీ నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల ముందుకు వస్తారని, ఆ తర్వాత కనబడరని వైఎస్సార్‌సీపీ నేత కాటసాని శివనరసింహారెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం పాణ్యంలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ నాయకులకు పదవులు తప్పా ప్రజా సేవ పట్టదని విమర్శించారు. కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం కల్లబొల్లి హామీలతో ప్రజలను మభ్యపెట్టడం .. గెలిచినా ఓడినా కనిపించకుండా పోతారన్నారు. అలాంటి నాయకులు అవసరమా అని ప్రశ్నించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. కరోనా సమయంలో ఆ పార్టీ నాయకులు పత్తా లేకుండా పోయారన్నారు. ఎమ్మెల్యే కాటసాని ప్రజలకు నిత్యావసర సరుకులు, మందులు అందజేసి ధైర్యం చెప్పారన్నారు.



పార్టీలో చేరుతున్న గడ్డంపేట యువకులు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

పాణ్యం, గడ్డంపేటకు చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కాటసాని శివనరసింహారెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో దస్తగిరిరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పాలం చంద్రశేఖర్‌రెడ్డి, బాబు, సుబ్బరాయుడు, ఎల్లగౌడ్, జాకీర్‌ఉసేన్, రవిరెడ్డి, అశోక్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి, రామచంద్రుడు, రామలక్ష్మయ్య, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కర్నూలు(అగ్రికల్చర్): విద్యుత్ లైన్‌ల మరమ్మతుల కారణంగా మంగళవారం కర్నూలు నగరంలో ఉదయం 5.30 నుంచి 8 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



వైద్యులకు సూచనలు చేస్తున్న ప్రవీణ్‌కుమార్

ఓర్వకల్లు: ఆస్పత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వారిలో అధిక శాతం పేదలు ఉంటారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. వైద్యులు రాజేశ్వరి, నస్రీన్, యోగేశ్వరి, వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

మొజాయ్ చిప్స్ తరలిస్తున్న లారీ సీజ్



అధికారులు సీజ్ చేసిన లారీ

కర్నూలు (న్యూటౌన్): బనగానపల్లె మండలం పాతపాడు నుంచి బెంగళూరుకు అక్రమంగా మొజాయ్ చిప్స్‌ను రవాణా చేస్తున్న లారీని సీజ్ చేసినట్లు జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి.రాజశేఖర్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు సోమవారం జిల్లా మైనింగ్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొజాయ్ చిప్స్ తరలిస్తున్న లారీని సీజ్ చేసి ప్యాపిలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తనిఖీల్లో జిల్లా మైనింగ్ విజిలెన్స్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.

నేడు కృష్ణాపురంలో ఎన్నికల ప్రచారం

కోడుమూరు రూరల్: మండలంలోని కృష్ణాపురం గ్రామంలో మంగళవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కోడుమూరు జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి పర్యటిస్తారన్నారు.